## బీఆర్‌ఎస్‌కు ప్రజలే అధిష్ఠానం..
# కాంగ్రెస్, బీజేపీలకు ఢిల్లీ అధిష్ఠానం

- ముఖ్యమంత్రి ఎవరో చెప్పుకోలేని వారు సుస్థిరమైన పాలన ఎలా అందిస్తారు
- పదేండ్లలో హుస్నాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాం
- మళ్లీ ఆశీర్వదిస్తే పట్టణాన్ని నంబర్‌వన్‌గా నిలబెడతా
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- పట్టణంలోని 4, 16వార్డుల్లో ప్రచారం

హుస్నాబాద్, నవంబర్ 13 : సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్‌కు ప్రజలే అధిష్ఠానమని, ప్రజల అభీష్టం మేరకే పరిపాలన కొనసాగించడం జరుగుతున్నదని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఢిల్లీయే అధిష్ఠానంగా ఉండి అక్కడి నాయకుల అభీష్టం మేరకే పరిపాలన కొనసాగుతున్నదని, ఇలాంటి పార్టీలకు ఓటేస్తే హుస్నాబాద్ లాంటి పట్టణాలు ఎలా అభివృద్ధి చెందుతాయని ఆయన ప్రజలను అడిగారు. తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్ కావాలో... పదవుల కోసం కొట్లాడుకుని అభివృద్ధిని పట్టించుకుని పార్టీల నాయకులు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఎవరో చెప్పుకోలేని వాళ్లు వచ్చి అబద్ధపు మాటలు చెప్పి మోసం చేసే కుట్రలు చేస్తున్నారని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని 4, 16వ వార్డుల్లో ఎమ్మెల్యే ఇంటింటి



హుస్నాబాద్‌లో రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

ప్రచారం నిర్వహించారు. ఆయనకు అడుగడుగునా మహిళలు బొట్టు పెట్టి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం అక్కన్నపేట రోడ్డులో జరిగిన రోడ్‌షోలో సతీశ్‌కుమార్ మాట్లాడుతూ 2014కు ముందు హుస్నాబాద్ పట్టణం ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. రెండుసార్లు బీఆర్‌ఎస్ ప్రభుత్వం గెలిస్తేనే ఇంత అభివృద్ధి జరిగిందంటే మళ్లీ గెలిస్తే ఇంకెంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలన్నారు. పచ్చదనం, పరిశుభ్రతతో పట్టణం ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. ఇంత అభివృద్ధి జరిగింది కాబట్టే పట్టణానికి రెండుసార్లు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయన్నారు. హుస్నాబాద్ పేరు దేశమంతటా మార్మోగిందన్నారు. 2014, 2018 ఎన్నికల్లో హుస్నాబాద్ పట్టణ ప్రజలు భారీ మెజార్టీ ఇచ్చారని, ఈసారి కూడా భారీ మెజార్టీ ఇచ్చి గెలిపిస్తే హుస్నాబాద్ పట్టణాన్ని నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి అసెంబ్లీకి వెళ్తానని చెప్పారు. ఎక్కడి నుంచి వచ్చి ఇక్కడ అభివృద్ధి చేస్తానని చెప్పడం, ఇప్పటి వరకు ఇక్కడ అభివృద్ధే జరగలేదని అబద్ధపు ప్రచారాలు చేస్తున్న వారిని నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజనీతిరుతిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, కౌన్సిలర్లు జనగామ రత్నమాల, పెరుక భాగ్యరెడ్డి, గూల్ల రాజు, వాల సుప్రజ, బోజు రమాదేవి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ అన్వర్, ఇంద్రనీల్‌బాబు, క్రాంతిరెడ్డి, చిరంజీవి, విజయభాస్కర్, పరశురామ్, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, బూత్‌కమిటీ సభ్యులు, యూత్ నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లోని నాలుగో వార్డులో ఎన్నికల ప్రచారానికి తరలివచ్చిన జనం



హుస్నాబాద్ టౌన్ : పట్టణంలోని ఏడోవార్డులో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తున్న బీఆర్‌ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి

## వాడవాడలా విస్తృత ప్రచారం

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 13 : హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ గెలుపుకోసం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టణంలోని 2,7,9,11,20 వార్డుల్లో సోమవారం కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి, సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు బోజు రమాదేవి, వాల సుప్రజ, మాజీ కౌన్సిలర్ నమిలికొండ రాజయ్య, పచ్చిమట్ల ప్రతిభ, బీఆర్‌ఎస్ నాయకులు బండి పుష్ప, ముప్పిడి రాజిరెడ్డి, బోజు రవీందర్, మిల్కూరి రవీందర్, దొంతరబోయిన శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, భూపతిరెడ్డి, మేకల ఓదెయ్య, రాజయ్య పాల్గొన్నారు.

## సతీశ్‌కుమార్‌కే మా ఓటు

-శనిగరం రజక సంఘం, భవన నిర్మాణ కార్మికుల ఏకగ్రీవ తీర్మానం



సతీశ్‌కుమార్‌కు మద్దతు తెలుపుతున్న రజక సంఘం సభ్యులు

కోహెడ, నవంబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌కు ఓటు వేస్తామని సోమవారం మండలంలోని శనిగరం గ్రామ రజక సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది. మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. గ్రామ భవన నిర్మాణ కార్మికులు సైతం సతీశ్‌కుమార్‌కు ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మందపల్లి రమేశ్, ఉపాధ్యక్షుడు జాలిగాం రాజయ్య, సంఘం పెద్దలు బెజ్జంకి మల్లేశం, జాలిగాం హనుమంతు, మందపెల్లి రాజయ్య, గడ్డమీది పెద్ద నర్సయ్య, నడిపి నర్సయ్య, బక్కయ్య, నర్సయ్య, చిన్న నర్సయ్య, జాలిగాం అనిల్ పాల్గొన్నారు.

## సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



ధర్మారంలో ప్రచారం చేస్తున్న మాజీ జడ్పీటీసీ మాలోత్ బీలూనాయక్

అక్కన్నపేట, నవంబర్ 13 : హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌ను మూడోసారి గెలిపించాలని మాజీ జడ్పీటీసీ మాలోత్ బీలూనాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, పలు గిరిజన సంఘాల నాయకులు సోమవారం మండలంలోని పలు గ్రామాలు, గిరిజన తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని ధర్మారం, అక్కన్నపేట, అంతకపేట, మల్లంపల్లి, మోత్కులపల్లి, పంతుల్‌తండా, మసిరెడ్డితండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకే ఓటు వేసి సతీశ్‌కుమార్‌ను గెలిపించాలన్నారు.

## కొనుగోలు కేంద్రాల సందర్శన

అక్కన్నపేట, నవంబర్ 13: మండలంలోని జనగామ, చౌటపల్లి, పెద్దతండాలో టీ సెర్ప్ (ఐకేపీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం టీసెర్ప్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ విద్యాసాగర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల్లోని రైతులతో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మార్కెట్‌కు వచ్చిన రైతుల వివరాలు, సేకరించిన ధాన్యం, గన్నీబ్యాగులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏపీఎం శ్రీనివాస్, డీజీఎం ప్రసాద్, వీవోఏలు అనిత, కౌసల్య, రేణుక, రాజు ఉన్నారు.



అక్కన్నపేట: ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన దుబ్బా తండా, బల్లునాయక్‌తండా కాంగ్రెస్ కార్యకర్తలు



ఎల్కతుర్తి : ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

## గెలిపించే బాధ్యత మీది..
# అభివృద్ధి, బాధ్యత మాది

బీఆర్‌ఎస్‌లో చేరిన 150 కాంగ్రెస్ కార్యకర్తలు

- కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి
- వార్ వన్‌సైడ్‌గా సాగాలి
- ఆహ్వానించిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

అక్కన్నపేట, నవంబర్ 13 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించే బాధ్యత మీరు తీసుకుంటే.. ఇక నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసం ముందుండి, అండగా ఉంటానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని రేగొండ గ్రామానికి చెందిన సుమారు 100 మంది, దుబ్బాతండా, బల్లునాయక్‌తండాకు చెందిన 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే, ఆయన తనయుడు ఇంద్రనీల్ బాబు సమక్షంలో వేర్వేరుగా బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యేతోపాటు ఇంద్రనీల్‌బాబు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, ఇంద్రనీల్‌బాబు మాట్లాడు తూ... ఎన్నికల్లో గెలిచేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఓటర్ల తీర్పుతో ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతు కావాలని కోరారు. ఎన్నికల వార్ వన్‌సైడ్‌గా కొనసాగే విధంగా కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. కాంగ్రెస్ వచ్చేది లేదు... చేసేదీ లేదని హెద్దేవ చేశారు. బీజేపీలో అంతర్గతంగా కుమ్ములాటలు నడుస్తున్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాసర్ల అశోక్ బాబు, గిరిజన సంఘాల నాయకులు గుగులోత్ తిరుపతినాయక్, రాజునాయక్, సత్యంనాయక్, శ్రీనునాయక్, జవహర్‌లాల్, బీఆర్‌ఎస్ నాయకులు సూర్యరెడ్డి, ఎల్సుగొండ రవీందర్, ఇసంపల్లి రవి, యాస శ్రీనివాస్, మాలోత్ రామచంద్రం, రాజలింగం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సమక్షంలో చేరికలు

ఎల్కతుర్తి, నవంబర్ 13 : హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సమక్షంలో మండలంలోని దండేపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. దండేపల్లికి చెందిన సుమారు 110మంది యువకులు పార్టీలో చేరగా, వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ యువకులు బీఆర్‌ఎస్‌లో చేరడం శుభసూచికమన్నారు. పార్టీలో చేరిన యువతకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.